[illegible]
[illegible]
[illegible]
సం । [illegible]
[illegible]
[illegible] । పపము
[illegible] । [illegible]

మ॥ వెలదీ! యెవ్వరిదాన! వెవ్వతెవునీపేరేమి? యిచ్చోటికిం। దులకేతెంచితివేనిఁజూచి కడుసంతోషింతువాకీయవే। కలయూవెల్లనగంగసంగయునోత్తన్నాథ! నింటాడనా। కలరున్నంతసమింద్రలక్ష్మిని నినుంగామించినేవచ్చితిన్॥ వ॥ అనిపలికినయహానాంగనపలుకుల కలరికామపరవశుండైపురాకృతకర్మవశంబున విడువరానిపరమతసంబువిడిచి తన్నిష్ఠుండును, తత్పరుండును,తదేకశరణుండును,తద్ధ్యానుండునైయుండెనంతఁదముండునంతర్ధానగతుండై క్రమక్రమంబునఁదత్పరమతపంబునకు నాశనంబుగలిగించుచుండెనయ్యవసరంబున॥ చ॥ యతివర! నేవరంబులిడనాడకుఁ బోయితిపోవిహీనునా। క్షితిపతిఁజూచునంతట విశేషకృపారసమాత్మఁదోపసిద్ధియనుదుఃఖమున్నైనపివేడుకరానుపలాలనంబులం। చితగతిఁజేసిసర్వమువచించితిరాక్షసమాయవానికిన్॥ కం॥ వలదువిచారింపఁనృప! తిలకా! యికమీదిదారితెలియుమనఁగృతాంజలిపుటుఁడైవిగతభ్రముఁ। డిలాధినాథుఁడునుభక్తినిట్లనిపలికెన్॥ గీ॥ దేవ!వాణీమనోహర! దివ్యమూర్తి యిటులనాతపమంతయునేటఁగలిసె। నేమిసేయుదునికమీద నెవనిఁగొలుతు। నాయుతీయవెకరుణమైనప్రమేయ॥ వ॥ అనిప్రార్థించిననేనునుఁగరుణించి నీవునీసహోరాహార్యంబున నవార్యభక్తితాత్పర్యంబునజనార్దనుఁబ్రార్థించినందపస్సిద్ధియగునని ననతండతిప్రయత్నమున హిమవంతంబునకరిగి నారాయణునంతస్సన్నిధానంబు గల్పించుకొనియిట్లని వినుతించె॥ కవిరాజవిరాజితము॥ జయజయమాధవసాధుజనాధిపసాధితనాథసుబోధనిధే। జయజయకేశవనాశవినాశవిశాలనిదేశగిరీశవశా।జయజయసుక్రమవిక్రమవిక్రమచక్రహతాక్రమశక్రరిపో।జయజయవారిదచారుశరీరవిచారవిదూరకుమారగురో॥భుజంగప్రయాతము॥నమస్తేనమస్తేస్వనస్తుత్యకీర్తే।నమస్తేప్రశస్తాభ్రసవ్యాభమూర్తే।నమస్తేనిరస్తేభనాథార్తికర్తే। నమస్తేతపస్తప్తసద్ధార్తివర్తే॥కం॥ మామవసకలజనాంత। ర్యామిన్సనకాదిసన్నుతామలధామన్।స్వామిన్ భక్తావనమ।ప్రేమన్పతగాధిరాడ్వరేణ్యాలలామన్।
చ॥ ఇటులనుతించుచున్నజగతీశ్వరుచెంగటనిందిరేశుఁడు। తటటగతిఁబొల్చిపిల్చినృపతల్లజ! కార్యముదెల్పుమాయనం।బటుతరసంభ్రమంబెసగఁబాదములంబడిలేచిదేవరా।విటమగుభక్తిఁగొల్తునమదిన్సురరాజ్యమునా కొసం

విదేశ—ఆజ్ఞ॥ సుక్రమ—యోగ్యపద్ధతి॥ విక్రమ—బుద్ధిసామర్థ్యము॥
కుమార—మన్మథుడు॥ వర్తి—కోవధము॥

గవే॥ గీ॥ అనుమహారియునట్లు యగు గౌతమపదపంక్తి। ననియుద్భృశ్యాదమ్యోపంతేఁ
గొంత। కాలమునకు రాజమౌళి చే నేంద్రుఁడై। గౌలిముజ్జగంబులేలెదనయ॥
వ॥ అనిననారదుండిట్లనియె నయ్యా! యింద్రున కింద్రపదంబేమిటం బోలంగ
నపుడతండెట్లు ప్రవర్తిల్లెం జెప్పుమనుటయు॥ ఉ॥ ఎంతయు వేసివేఁగుకమరే
శ్వరుఁడెక్కటి రాజ్యమేలుచోఁ । గొంతకుఁ బ్రహ్మహత్యయును గొంతక పా
ల్యాఁగమించుదోషము౦। గొంతకు సింధుసేనుపథ గొంతకుఁ గొన్నియుఁ గూడి
బాలితే। యంతయుఁ గోలుపుచ్చి ప్రదశాధిపతిత్వము పొందె బావిసన్॥ వ॥ అ
ప్పుడప్పాకశాసనుండు వాచస్పతి సహితుండై నాకడకు నరుగుదెంచి ప్రార్థిం
చి కింపవసంతయు నెఱింగించి కావున బ్రతిక్రియయు నెఱుంగించి రక్షిం
చుమనిన నేనునంతియు ధ్యానించితి యంతయు నెఱింగి ధన్వంతరి జన్మవృత్తాంతంబు
నతని తపంబును జనార్దన వరప్రభావంబును నింద్రునకుం గలిగిన దోషంబు
లును బ్రతివిధానంబు నెఱింగించుచు నతండు ననిశ్చ్యవితగతి గౌతమికిం జని
స్నాన సంధ్యాద్యనుష్ఠానంబులను దీర్చి యచట నొకచో హరిహరులం బ్ర
తిష్ఠించి యిట్లని ప్రార్థించె॥ చ॥ వెలయగ వేయుశీర్షములు వేయుపదంబు
లు వేయుఁగన్నులుం। గలిగి విరాట్స్వరూపమున జగంబులనింద్రసృజించి పెం
చుచు। న్విలయము నన్పుచున్ వెలుగు వేల్పులకెల్ల మేమును లెన్నము నెలకొలవు
చ్చఁబొల్చు శివకేశవులన్మదిఁ గొల్తు నెంతయుఁన్॥ వ॥ అనిప్రస్తుతించినం బ్ర
సన్నులై హరిహరులభీష్టవరంబులడుగుమనుడు నింద్రుండు తనయుపద్రవం
బెఱింగించి మహారాజ్యంబు వొందియునన్న నెంతయునట్లుగ ననుగ్రహింపుడనిన
నట్లయగుం గాత మని శివకేశవులు పలికిరి॥ శ్లో॥ ఇహజన్మని పూర్వస్మిన్
యత్కించిత్సుకృతం కృతం। తత్సర్వం పూర్ణ తామేతు గోదావరి నమోస్తు
తే॥ వ॥ అనిస్మరించుచు నవ్వెండి వ్వా గౌతమి ప్రవాహాంతరంబున స్నానం
బొనరించు నవ్వాడు మత్ప్రసాదంబున బూర్వజన్మకృత దుష్కృతంబులం
దొలంగి సుకృతియై యిష్టార్థంబులం బొందు ననుడు నంత గ్రానంబు నొంది
యింద్రుండు నట్లానరించి బృహస్పతియుతుండై తదీయంబునకుం జని పరిత్యక్తా
ధుర్యుండగు ధన్వంతరిం దోర్చిపుచ్చి శిష్టపరాజ్యం బేలుచుండెఁ మునీం
ద్రా! దేవేంద్రుండు స్నానంబొనరించినచో మంగళీయనుపేరనది యై గం
గాసంగమంబునొందె నింద్రప్రతిష్ఠవలనం గోవిందుం డిందేశ్వరుండనియుఁ
గార్యసిద్ధికరుండగుట నీశ్వరుండు సిద్ధేశ్వరుండనియు నొప్పి రవి మొదలచట
గోవిందమనియు మంగళీసంగమనియుఁ బూర్ణాంబనియు నైంద్రంబనియు

బాహాస్పత్యంబనియుఁ దీర్థంబుత్పన్నంబయ్యెనందలిస్నాన దానాదికంబ క్షయఫలప్రదంబు॥ క॥ మునికులనాథనిశాకర। విను మేతత్పూర్ణతీర్థవృత్తాంతంబు। వినినం జదివినవ్రాసిన। జనులకొగిఁ భ్రష్టరాజ్యసౌఖ్యముల బ్బున్॥ వ॥ ఇదిపూర్ణతీర్థవృత్తాంతంబనంతరంబు శ్రీరామతీర్థాదిదివ్య తీర్థంబులాప్పునని పద్మజుండాత్మజునకుం జెప్పెనని చెప్పిన॥ క॥ వినిసంతసించి నైమిశ। వనవాసులుసూతుఁజూచిపరమాదరులై। వనజోదరుఁడెక్కెలితిగిం। చెనాత తీర్థములమహిమ చెప్పుమాయనుడున్॥

—* ఆశ్వాసాంతము. *—

మ॥ త్రిజగన్నాథరమాధినాథవిధిసద్బృందారకేశాదినా। కజసందోహకిరీటకోటివిలసద్రత్నప్రభా। ప్రజసీరాజితపాదపద్మయుగ శ్రప్రచ్ఛాదితాస్మయుథ। కృత్జనాశాస్మజుసుషమహాత్మహానపోధిద్వ హాసద్గృహా॥ క॥ లింగాసంగరహితసు। శృంగాతుంగోత్తమాంగలితసుర గంగా। రంగానుషంగకలుషవి। భంగానాంగలింగవంధనశాంగా॥ మాలిని॥ ప్రమదప్రషతురంగారంగనాథానుషంగా। విమద్భృతసుకురంగారంగయుక్తాంతరంగా। సమకలితభుజంగాజంగమస్థావరాంగా। శమితజనన సంగాసంగపాపౌఘభంగా॥

గద్యము.—ఇది, శ్రీపరమేశ్వరానుగ్రహ సమాసాదిత కవితావి
చిత్రాపస్తంబసూత్రపవిత్ర, కౌశికమునివంశవర్తిగోత్ర,
శ్రీపాదకులకలశార్ణవ పూర్ణరాకాకైరవమిత్ర,
సుబ్రహ్మణ్యార్యపౌత్ర, వేంకటయజ్వాగ్ర
పుత్ర, సుచారిత్రానునాతనోభ
యకవిమిత్ర, సకలసజ్జనవిధేయ కృష్ణమూర్తినా
మధేయప్రణీతంబైన గౌతమీమాహాత్మ్యం
బను మహాపురాణంబునం బూర్వ
భాగంబునందుఁ జతుర్థా
శ్వాసము.

శ్రీ పర మే శ్వ రా ర్ప ణ మ స్తు శ్రీ.

శ్రీ రస్తు.

గౌతమీ మాహాత్మ్యము.

పూర్వభాగము — పంచమాశ్వాసము.

క॥ శ్రీపాదాపదమలశే। పాపాటితలోకవిభుతాపాలజనన। శ్రీ
పావనవంశకృష్ణు। శ్రీపదయుతభాగనే। శ్రీపతి మేశా॥ వ॥ దేవా! దివ్యచిత్తం
బున నవధరింపు మనిశిష్యుండు శౌనకాది మునులకిట్లనియె నట్టియంగిం
చిన సంతసించుచు। తానటం బుండు నిఖిలము ట్లు వెప్పుచున్నాఁడు॥ గీ॥ తెలుఁ
చునంతన భూప్రజనాతాగ్య్రపముసుఖము। లఘుపాపములను నివారింపఁగ నంగు।
నట్టిశ్రీగౌతమీకథావక్త్రం జేసంగ ధరిత్రి వచించెద విను సావధానముగను॥

—* శ్రీరామోత్పత్త్యంశము. *—

మ॥ సరయూతుంగతరంగరేఖపరిసంస్పర్శపూర్ణకుల్యాగణ్యతా। విర
తాసేచనమూడుతాలలుక మున్నార్న్యం దూర్ణమైపండునే। కరశాల్యాదిసంఘమున సస్య
ములసౌఖ్యంబిచ్చుచున్ భూమిలో। నమితో కోసలకాదిభూనమములో మాధ్య
పట్టంబొప్పెడున్ ॥ 4 ॥ మాంపదములలో మున్నెన్న వెన్నుగురులు,
పోలువరెనొప్పవీధులవాలు, వాలు। వాలుచను సన్నపాలిచ్చనాలు, నాలు।
బిడ్డలనెసంగుగేస్తులదొడ్డమేలు॥ క॥ త్యాగబలకావ్యనవ్యార్థిక। జనులకును త్యాగ
తసౌఖ్యసంధాయకమై। దనరువసుధకున్నాయకే। మణియునగరాజధాని
మహిమోన్నతచేత॥ వ॥ ఏతాదృశమహామహిమాలంకృతబై భూతలంబున
విఖ్యాతివడసిన సాకేతపురంబునకధినేతలై ఖర్వాతిపంశసంభూతులై
వైవస్వతుండు నిక్ష్వాకుండును, నృగుండు, మరుత్తు, అంబరీషుండు, కకుత్స్థుం
డు, పృథువు, యువనాశ్వుండును, బృహదశ్వుండును, మాంధాతయు, ముచు
కుందుండు, ననరణ్యుండు, త్రిశంకువు, హరిశ్చంద్రుండు, సగరుండు, అంశు
మంతుండు, దిలీపుండు, భగీరథుండు, నహుషుండు, రఘువు, నజుండులోనుగా
గలరాజన్యులు నసాధారణవైభవంబునం బొడముఁ వంశకర్తలును, చక్ర
వర్తులు మహానుభావులు నఖండకీర్తికాంతాలలాములై పరమపదంబునొం
దిరి. వారలయనంతరంబునఁ బ్రదేశాయుగాలంకారుండై॥ చ॥ దశరథుఁడం

తరాచలమదంతయకీర్తిహారదూలలామండుం । బహుపతిభక్తికామాంచుసమ స్తనరేశ్వరసుప్రశస్తుఁడు । గ్వశదమణికిరీటపరివేష్టితనానుపదాభిరాము డుఁ । దశరథనాముడొప్పవసుగన్విబుధాహితమర్వరాముడై ॥ సీ॥ సత్సం తతులనిల్పు జైవాతృకుఁడు సర్వచక్రంబులను నేలు సత్ప్రభుండు । దోషాకరుఁడు గానియోషధీశుం డెల్లసన్నగించనికి ఖాశ స్తమూర్తి । అకలంకుఁడైనమహా విధుండెందునిశాటత్వమొందని ఘట్టిరాజు । గురుగదమొందనికువలయమి త్రుండువిషరాశిఁబొడమనివిశదకీర్తి ॥ అతఁడనఁ బెంపొంది తా మహామైన రా జ్య। ముసుఁదమమువొవఁబాలించుచునుధరిత్రి। నఖిలధర్మపరాయణుండగు చు దశర। థాఖ్యనీరాధచంద్రముఁడలరుచుండు॥ కం॥ అయొడయనికిన్ముగ్గు రు। కాయజునమ్మోహనాస్త్రకళలఖిలసతీ। గేయులు కౌసల్యయుఁగై। కే యిసుమిత్రయుఁనఁగలరుగృహిణులు పోఁగదన్॥ ఉ॥ పాడియుఁబంటయుంగ లిగి బల్విరులంధులఁదూఁగుచుండు నా। తేమసభార్యుఁడై తగుతరింగురియన్నె లయొమవాసలే। గోడునులేక భూప్రజకుఁగోరుసుఖంబులుదొప్పదోఁగగా। బాటిగ రాజ్యమేలుచును బాసిలు నా సమయంబునందునన్॥క॥ సురరాజ్యంబు నకసురా । సురులకుఁదమలోనఁబోరలు చూపట్టుటనా। యురుదెగలవారి కొగడు। ఘ్చరసంగరమయ్యె జగదుపప్లవకరమై॥ గీ॥ హరుడువారివేఁ నణం చిననణఁగకఖిల। జగదుపద్రవముగ రౌద్రసరణినట్లు। పూనికలకాలమునుబో రుపోరునందు । నెన్నటికి నోరుజయమంద రేమిచెప్ప॥ క॥ వారోడినవీరోఁచి యు। వీరోడినవారునేచివిడువక సముతై। పోరెడుసమయంబునబయ। లీరీతి నిబలెఱుఁగదక తివవాగువినన్॥ ఉ॥ పాయకకోసలేశ్వరుఁడు వతిఁబలుదున్న కేలంకునంజయం। బాయతకీర్తియుంగలుగునన్నసురాసురులాలకించి వే। బోయిరయోధ్యకందుమును మున్నుగనాదొరఁజేరి సర్వము। న్వాయము వె ల్లుంగఁజెప్పితమపక్షముకమ్మనివేడ వేడినన్॥ కం॥ ఉగ్రీకృతమునుఁడెలి వుచు । నరనాథుండేనువత్తునదువుమినాఁబ। ఝ్యాదయతిగనంత తేద్రిం। మ్ము సులనుజను దెంచిన్నపతిమణి వేడుటయున్॥ మ॥ వినుదేమున్విను చాలి పార్థనమున స్వచ్ఛేతు వాజిన్నప । ర్వనికాయంబుసకంద గానను హాగి న్వాగ్దానముం జేసితిం । జనదేరానిక మీకటంచని చిరాజన్యుండు దోరాగవే। దిన త్రైకేయునిలోంచుస్వర్గమతి గాఁ తీవ్రీ రథారూఢుఁడై॥ చ॥ అతిగిను కేంద్రవంద్యుఁడు ముయోహవనోహలుడన్న రెందుదిడ । త్రతిసనితత్తివచ్చి కధుదర్పమునూళ్లను రారిసేనతోన్। గుహతరవాకటన్మరు గుబోల్పి విజింప

లఁదోలిపై ఖలిం । దరుమఁగ వానువారి రియథాయథనై విదిచెట్టుకొందు
ఱ॥ ఉ॥ పాఱెడు వేళవారి దళవాయి ఫదాసిటులుండునే నసీ । భోరునఁ
బ్రాణభీసఁగొని పోన నుశంబగుఁగాక మృత్యువౌ । పారుడుచోట లేదిఁకధి
వ్రాలెటు చేసియుందప్పనోటుము । వారలకీ ద్రుతేఁ రిసి పాదుకొనుండనపో
ఱవమాకలుగ॥ గీ॥ మానమునఁ కాగ్రగుణ్యుఁడు ప్రాణమరయ । నెట్లుపో
వునో పోవునదేమిస్థిరము । యనిఁ బోరి పారినయుశమానను దుమరిలి. మరిఁ
గవిసి రొక్కపరిభీమపరిణయసంగ॥ వ॥ కదిసితోమరభిండివాల పరశుపట్టి
సగదాకుంత కరవాలాదిసాధనంబుల నొక్కపెట్టునఁ బట్టుముట్టి పెట్ట
లు గట్టునట్టుఁగొట్టుటయు నట్టైడనన్నరనాథుఁడును నిబిడఘనాఘనచ్ఛ
న్నదినవాధునివిధంబుననుండియు నొక్కించవడికి నుఱుకుమిగిలి తెరపిగనితె
రిపియూసిబాణ పరంపరలనగులఁ జించి చెండాడు నప్పుడుభయబలంబులును
భయపరాక్రమంబులం డీకొని యొనందు నిందు నివదాంధుండును, నగ్నినగ్ని
హోముండును, నిశితపసిఁధూతవాహుండును, నిరంబుతినవిదితయు, వరుణు
నుగ్రకరుండును, గాలిగాలవాణియు, గుబేరుగర్భిఁండును, నీశానుంగీశ
నాసుండును, దశదిక్ఫలాధిపతినముచి బ్రాతలగుయాతుధానులనుఁ
దఱుకఁగలనిఘులనిధులు నస్తిపతులనస్తిపతులును. సాదులసాదులును, సు
భటులసుభటులును, గదిసి, బలోద్ధితపతాకపటలంబు పటుపిశితఖచితనము
ద్భూతకీలాలంబుగాఁబ, ధనుర్విముక్త బాణపరంపరానిశిత సంఘాతాంధకా
రంబుకరివాల ప్రభాజాలంబపసముంప, రధులువిరధులుగఁ సారధులువీత
మనోరథులుగ, నేనుంగులుపీనుంగులుగ, తురంగంబులువికలాంగంబులు
గ, బత్తులువిపత్తింబడ, డాకలుముకలుగ, పదంబులు దెగిపడంగాళు
లుగీలూడి నేలపాలుగ, నడుములువిఱుగ, చేతులూడఁగుస్తకలు త్రెగించుకొ
నందలలుతలప్రాయంబులుగ, గేకలనేకంబులునాకంబుముట్టనట్టహాసంబులు
బిట్టడర, కరవాలతోమరభిండివాలాదిసాధనంబులనసాధారణ విక్రమక్ర
మంబునంబోరినపోరుఘోరంబయ్యె- నయ్యెడఁ గేశశైవాలంబులు నధరప్ర
వాళంబులును బాహులతలును జంఘామకరంబులు ముఖపద్మంబులు, నేత్రమీ
నంబులును ప్రపదకచ్ఛపంబులును కంధరదరంబులును, నఖరగత్నంబులును,
కీలాలకీలాలంబునుగలిగి సంగరాంగణంబు గంగాప్రవాహంబు పగిదిరథ
హస్తిపత్తితురంగాదికళేబరంబుల మోచుకొని ప్రవహించెనట్టియవసరం
బున॥ క॥ ఇంద్రాదులఁగదిసినవై । త్యేంద్రులు దారుణ్యుమిగిలి తొంకరాటి

కలనన్ । సారథ్యంబు కౌశలముల్ బరపియుఁ । దంగ్రతఁ గోసలపతి పారఁదఱి
మిరితులన్॥ గీ॥ దశరథాధిరాజు దాకినసోకుల । మూఁకలెల్ల పీకఁబోఁతి
యితి॥ ఘోరశరములైన నారాచశస్త్రాస్త్ర । ములను ములిఁగి తెలివి పాసిచిర
పృతుఁ॥ మ॥ నియతిఁ గస్వంబు సమగ్రరంబుగను నాగ్నేయాస్త్ర సంధానమొం।
తయుఁ గావించి పరాక్రమంబునను రోషాధ్యాత్ముఁడై నేసి భూ । దయితా! వ
శ్యుఁడు కాచికొన్నను దసౌష్ఠవ్యంబు మైదానవ్వు । ప్వయు దానంత ముతెల్ల ఖేచి
రంగదుం బెల్లార్చి రొకం(ప్పన్నదిగన్॥ శా॥ ఆదివ్యాస్త్రము విస్ఫులింగవిసరం
బాభీలకీలౌఘముల్ । రోదస్యంతరమంత నిండఁగఁ గడున్ఘోరక్రియన్ రాగనం।
దాదిత్యోజ్జ్వలభాగ్యమానులగుచుద్దాహంభూమినాథా! ముముక్ష । స్వాని
స్వాంతులఁ బోల్పమంచాదిగ పశ్చాద్భాగమున్ జేరుచున్॥ మ॥ వెరకుం డేఁ
గలసింధుభూమిపతి వేవేవచ్చు నచ్చిచ్చటం । పగఘైర్యంబున వారుణాస్త్ర
మునఁ దావారించి నైపైఁ బరం । పరతైవశ్యుఁడు నాగసాస్త్రములు గీర్బ
త్యాస్త్రములై వ్రచిసం । హరణంబుం బొనరించి తోలెనములన్నాకౌకసుల్
ట్చుకన్॥ శా॥ చండప్రక్రియ నస్టు దోస్త్ర్బల సచ్ఛ్రేఁ బవాక్యంబుగా। దం
డుం దర్లఁ గఁజేయుచున్ స్వపతి కోదండోగ్ర మార్గ్వావో । ద్దండాగావముసం
దెసల్పది యున్నత్యంతయుమసహ్యశ్రీయును । గుండోపాసెటఁ జూడఁ వాసయ
గుచుంగోరాడి పోరాడుచోన్॥ మ॥ సముదిఫ్రీగఁబివింపాకిశరసంధా
నంబుఁ గావించి పి । క్రమమొప్పంబృథివీశ్వరుం బొకవిహ్వలంబాగున శ్లేయు
చు । స్సమయుం జేసియు నెల్లగోపరివిశృంఖలంబునో నేయవి । గిమహీం
కేదారుకంగనాయకత పదె స్త్రీస్వాంతులచోద్యయసన్॥ కం॥ రణసంభ్రమ
మునవోఱుగుటఁ । గనగమహీజాని బోదలఁ గని కేకయసం । జనితాంగనము
ననాగర । మణిచక్రమువక్రవిక్రమక్రమమొప్పన్॥ శా॥ దానంజేసి యుధా
స్థితిన్ రథమిలం దండప్రమాణంబుగా । కానందంబుగఁ జక్కనై నిలువగో
త్రాధీశ్వరుం డిమ్ములం । బానఁ ఘన్యముగాఁ గవాడుచు ముచి భ్రాంతాప్రదు
లక్షణతులం । దానాసంయమనీపురాతిథులగాదర్పంబునం జేసెగా॥ మ॥ ర
ధుబున్ సారథు లంగరుణ్ హయులు రారాజుల్ప వాతుల్ మహా । రథముల్ సావిని
పాదుబున్నమ సిపోఁ దస్తాగ్నులై చిక్కుఁవా । నృపులట్రింబరవంగఁ బోరు
డిగన వ్వైర్యాసు పన్న్యనో । రథసిద్ధింగని మెచ్చి రాదశరథున్ రాజాధిరా
ట్సారథున్॥ కం॥ ఈ సమరవిజయముఁ గని । భూతలపతి దేవతాప్రపూ
జ్యాందముం । గౌతుకముననవిశాలిని సా । కేతంబున కతిగమహీంపి కేలఁ

కలంబోవలక॥ వ॥ అతిగిసగరుకేశనవనిరంబు సేయుసత్రుడు నరోత్తమకి ల్లుటయుఁగని రాజతల్లజుండు డిల్లపడిఁయుప్పల్ల వాఫరిరిది నేమనిన రామ సంగ్రామంబున । వనచేసినదంతయుకెలుంగించినసంతసించి యుతెండిట్ల నిరె॥ వా॥ అహివా, నికశసంగ రాగమునంధాదిత్యాశిరోమణియుం । బతి నాత్యంబునఁ జేసినాసి ఎబుషే నాగ్రాసనస్థుండనై । స్తుతింపంబడితేవ దత్తకుసుమస్తోమగంధంబుది । క్రతువుబట్టింజను నెంచినాగతంబు దిగ్గ హాగ్రవంగ్యపడక॥ గీ॥ సకియ, నీవుసాహసమునకుమదిమెచ్చు । వర్త్రె నెంతువని మతిరెచ్చవాడ । చేమవనదగ్జ్ఞానవలసిన । యిప్పుడంగేవ మునకైనయుండు॥ వ॥ అనినసత్యయుగంగాతనిని యునేకి చీఁనినాంబరా భగన్నామంబుకానుకలోసంగి మహిమినిక నవస్వాసముండై పూజ్యసామ్రా జ్యంబేలుచుసుఖంబుండెను ఉయగ్రాహి॥ అంతటవసంతము [illegible] తనకము [illegible] మకరందాంచిత్యపిపాఁధ । [illegible] ముక్త్యత్రాంతదిగు [illegible] । [illegible] శాంతసోమ [illegible] సంతసముసింధు। [illegible] సనంత యుసాంచరాలక॥ సీ॥ మంవిప్రూ । [illegible] మంల నాంబుబాడై । సుకరాంశికాదిసత్త్వసంస [illegible] త్రైరాధిరాఘిఘువశబ్దములఁబ కొక । [illegible] యుక్తై [illegible] నాట్యంబు లై । [illegible] సకాంతాళినాట్యంబు [illegible] సంతసవాంవహిళ్ల । ముస్లధ్యా [illegible] జనరుంపుమాధ వుండు । సౌగసులకునెల్ల [illegible] నవమ । [illegible] త్రీవసల క్ష్మీగత్రిణ్ణియాడె॥ క॥ అలమాధవుపుసనేఁది । సలలితగతిఁబంట్లియా డుసమయమునంబుం । దల [illegible] జన్ములు । [illegible] లునల [illegible] రెము గైపూం [illegible]॥ గీ॥ [illegible] రఁచిమలయుమానము । తోవ [illegible] ంటలోనృచి । [illegible] దాత్సేమునసంగ । శె [illegible] బాగ్రియూకులూడి [illegible] ॥ వ॥ [illegible] సకలస్యంగాగసహాగసం బగువసంతాగమంబునసి [illegible] ॥ వ॥ [illegible] బద్ధినినిలికోకతల పాగాసిరిపూ [illegible] । బులసింగంబులరుందు దుండకపియుంబుల్లడిలేదొ లకా । [illegible] । [illegible] గినచెందుమఘోమాకపువన్నెకరవ్వనున్న వృటక॥ వ॥ వచ్చి రాజదర్శనంబు

ద్దేశించి ॥ఉ॥ ఏమిరతండ్రి! యెండగడపొంచితి పిందు తల్లిదండ్రిమ । మ్మీ
మొయిఁగావపాల్పర చిహ్నపు జలముల్ గొనివత్తువంచునీ । వేమరియుంత సేపచట
నిమ్మపరిశంబనమున్న యూయుమ! యొమ్మోముతోవారు లేరెవర యోచనుచున్న విప్రా
ణాధారుయువుల్ ॥ చ॥ మొఱమొలమూడు వేళ నమయాత్ర మునీశ్వరుఁ బుచ్చ నేలనం!
చలగిరి పోనియుఁ మృగములోనివాదవి చేసుకొన్నవో? జలములఁ దెగ్గదారి
తో? నిశాచరులారసిత్రెళ్ళనేసిరో । తెలియగరాదు కారణము ధీనిధి! యెం
తకు రాకయుంటకుఁ ॥ వ॥ అనియనేక విధంబుల విలపించుచున్న యా వృద్ధ
దంపతుల యొద్దకు దశరధుండు సకమండలుండై మెల్లన నడుచుటయుం బాద
విన్యాసశబ్దంబున వారు కుమారుండు వచ్చెనని వానినుద్దేశించి ॥ మ॥ తనపే
రాముయుఁగన్నతండ్రి తదయంగాకారణంబేమిరా । పెనుదాహంబున వేగు
చుంటిమురనీ వేమోవు దిక్కైతిరా । కనులుంగానలు లేని మాపయిఁ గృపాకా
రంబునీకేలరా । యనుకంపంగనకున్న నిల్తుమురమేమారాకుమారోత్తరా॥
క॥ అనివగచుచునిటు శారి । మ్మురుచును పలవించుచుండు నంత మహీశుం
డును మెల్లన నడుగిడుచుం । జని మునికిని నమస్కరించి జత నిలుచుటయున్॥
ఉ॥ మాటసేరంబు నందనకుమారుడు గాదని నిశ్చయించియా । రాటమతో
మహీశు ముని రాజు గనుంగొని పల్కె నెవ్వరీ వేటికి వచ్చినాడ వెటనేనిమదా
త్మజు నాత్మ వేది! యా । రాటవినీటికై చనెడు నాతనిఁ జూచితివే? మహామహా॥
తర॥ అనుడు రాజు నేన యోధ్యా పురాధిరాజను వేటకై । యనికి వచ్చితిన
చ్చటచ్చట శ్రేగుచుండి నేనిమి । తనయు నిన్నయ వేదిఁ జూచితిఁ దత్కథాక్ర
మమెల్లనే । వినుతెమెల్లన చెల్ల నీరిదివీనిఁ జెందగఁ జేసె ప్రొడి॥ వ॥ అనిసభ
యుండు భూపతి నయంబునఁ జెల్పుడుగిల్లపోయియు । మ్ముని సుతవార్త మేమి
యనిపోల్పరఁ జెప్పెదునంచుకింపలై । తనయుని వృత్తముం వినిన దాక జలంబు
లుగోలినంతయు । స్మన మానసజంకువో చెలువుమా? నినుఁ జూడభయంబు
వుట్టెనుఁ॥ వ॥ అనిన నద్ధగణి కాంతుండత్యంత సాధ్వసంబున గడగడవడంకు
చుఁ గోరయుంచ కొంతయు నేరింగించిన విని హాహాకారంబు సేయుచు ధరణి
కొరిగి మూర్ఛబోయి కొంతవడికి న్వాశ్వాసితులై తెప్పిరి యుప్పరమదంప
తులిట్లని విలపించిరి॥ చ॥ పురోసమునీశ్వ పోసి మనవున్నెరు దారి కిమెట్లు గట్టు
నో? కొడుకనిత్ర పుట్టినదిగోలెగమంగను నంత నంబున। ఇటెదొదమింతకే
పొడలపోవప్రుడైవము నైపలేకపో । చడనిను మమ్మిఁ బాపిముటు బాముల
పాల్పడమార్చినకటా॥ ఉ॥ [illegible]

హాటక । ద్భాసురకీర్తిహాజనవప్రాపావనపాటుఁగన్నతండ్రిమా । వ్వాస
లసీవు సేయుటకు మారుగనిన్నుఁజేతొగ్గిఁబెట్టిమా । దోసమ్ముఁజేతుల న్వెలిగి
దుమ్ముగఁజేయుగనవ్యోనఘ్యాయా॥ వ॥ అనిగోలుగోలునంగంటికినిమంటి
కినేకధారగఁజేప్పుచు రాజాదిత్యముగంతై॥ గీ॥ ఓరిరాజాధమా గుడ్డియగు
ముఁజెవుడునఁ । బొందివృద్ధులనుగుమారుపుత్రునొకని । నరకిముఖ్వరవ
రికినదురితమంది । తెంటికంబమువెగనేయనిల్లువడదె॥ వ॥ అనుచునత్యం
తామర్షంబునసీవునుంబుత్రవియోగదుఃఖంబునఁ బొడవడఁగుమని శపియిం
చివారాదుఃఖంబునంబు పెల్లుడుఁ గాంధర్వంబునొందిరట దశరథుండునతి
శోకవ్యాకులితచిత్తుండైయుత్తరిఁ దాపసద్వయంబున కగ్నిసంస్కారాద్యు
త్తరక్రియలాచరించి యథాగతక్రమనగమునుండై కులగురుండగువసిష్ఠునా
హ్వానంబుగావించి జరిగినదంతయు నెఱింగించి తదనుమతిం బాపోపహతి
కిఁబ్రాయశ్చిత్తమాయమేధయాగంబుసేసి పూతుండై యపుత్రకుండుగాన
ఋష్యశృంగపురస్కారంబునం బుత్రకామేష్టిసలిపి యందగ్నిదత్తపాయ
సాన్నంబుభార్యాత్రయంబునకుఁ బంచియిచ్చిమాయుచు దద్భుతశాయివిశే
షంబునంజేసి గర్భిణులైరి యంతరంబ॥ గీ॥ కాంచెఁగౌసల్యరాముఁదాళుస
పిరాముఁ । బడసెఁగైకేయిగుణభక్తిభరితుఁ భరతుఁ । గనెసుమిత్రయుశౌ
ర్యలక్ష్మణులలక్ష్మ । ణునినిశత్రుఘ్నుశత్రుఘ్నులసుతుల॥ చ॥ నలువచ
తుర్ముఖంబులనాలుగుసంపదములనున్నహరియా । త్వలనయనాయుధప్ర
థితబాహుచతుష్కమునావనుంధరం । గళలగభీగతకారివుసికారణదశప
రాక్రమంబునన్ । నలువురునన్నదమ్ములుఘనంబుబొగడ్తలకెక్కిరున్నతిన్॥
క॥ నలుగురుబొదుకుపెనఁగురు । మెలతలునుంగలసిమెలసిమెలగుచునుం
డన్ । బలువై భవమొప్పగఁ ధరా । తల మేలుచుదశరథుండుదనరుచునుండెన్॥
సీ॥ అపుడుకౌశికుడధ్వరావనార్థము వేడితోడ్కొనిపోవ సుతులక్ష్మణులరామ।
లక్ష్మణులనుఁగొనిలలిఁజనుచద్వానుఁ స్వామునవమహావిద్యలన్నియునొసగి । సుప
జేశమొనరించెన్నపమాతియుటజోపకంఠమతిగొటకనువధించి । మరిసు
బాహునిద్రుంచిమారీచుదోలినయంతరాయమ్ముగయజ్ఞమడరె॥ గీ॥ సాను
జుడురాముడంతనమ్మౌనివెంట । మిథిలకరుదెంచిసీతకై ప్రథితమైన । యీ
శుచాపము వేగుదునెత్తరాని । దానినవలీలఁగొనిసభలోనవిరిచె॥ శా॥ రారా
జున్విస్మితిందుచుండశుభతూర్యధ్వానముల్మ్రోగుచో । నారాజన్యుఁడుగాదు
లంగడిగికన్యాదానముంజేయగా । శ్రీరాముండుపవిగ్రహించిశుభదృష్టిం

చెంద్రిమాడెన్వ్వరా । కాకోపేశమఖోర్వీజాతసుగుణౌఘస్ఫీతసీతందగన్॥
వ॥ అటమమున్ననిజసమూహ్వానంబునవచ్చియున్న భరతలక్ష్మణశత్రుఘ్ను
లకునుం గన్యలనిచ్చివివాహంబు గావించి సపుత్రకుండగుదశరథునంపిపుచ్చ
టయును॥ శా॥ మధ్యేమార్గమునందురాముడెదురైమాత్సర్యమొప్పంబ
రా। సాధ్యంబైనకుఠారధారితఘుతీసర్వంసహాదిబ్జభో। మధ్యంబులోగా
రిలేకనిండిలోనభిమప్రక్రియంబాపరా । వధ్యంగానొనరించెరాముడహో
తావష్టంభవోద్దాముడై॥ గీ॥ పరశురాముభంగపరచినరఘురాము । మె
చ్చిదశరథుండుగ్రుచ్చిమెత్తి। కౌగిలించిపిపులకోత్సాహలమ్మునం । జేరెపు
రము సపరివారుడగుచు॥ సీ॥ పదపడిసామ్రాజ్యపట్టంబువసిష్ఠాయుడగు రా
మునకుంగట్టనవనిసేత। నలపోయుటకుంబాపకలితయామంథరాబోధంగై కే
యిదుస్సృద్దిదలచి । తనవరద్వయము రాముని వనవాసంబుభరతుడునిలనే
లుదొరయగుగాగ । నడిగిననాడయుండును మప్రవేశముగామినడలుచుండుడు
రాముడదియొల్లింగి॥ తాపసాకృతిందాల్చిసోదరుడు సతియుం। దోడరాగా
జ్యసౌఖ్యముల్దోలిచియైచి। కారుటడవులంజిరుగంగంగడలిపోయె। లీలంబిత్రృ
వాక్య పాలనాశీలుడగుచు॥ వ॥ దశరథుండునపుత్రవియోగవేదనాదోధూ
యమానమానసుండై మౌనిశాపంబుస్మరించుకొని పరితాపంబునొందుచు
ననశనవ్రతంబుపూని యొకకొంబఁబడియుండెనంతట॥ ఉ॥ పుత్రవియో
గదుఃఖమునభూపతికంతవిదాహతాపముల్। గాత్రమునందుగ్రమ్మనొసెం
గంపము పెంపరమయ్యెనేత్రముల్ । శోత్రములడ్డమాకపడెశోషిలెవాతె
రవేకిపుట్టెహ్హా । గ్గోత్రమభిన్నమయ్యెస్పృహాతోనుఁ గెంబఱుకేగెనాడు
లున్॥ క॥ దంచినగతిశలమేరగ। లించినగతినడుము మెడలమేరురదాళ్లా।
గించినగతికాళ్ళగిస్సినుంచినగతిజ్వరముదాకెభూపతికంతన్॥ క ॥ చలివ
చ్చెమెదటునార్చెను। దళసరిగముదాల్చె మేనుతలమోదవెం। బలుతేలుపో
టులట్టుల। నిలువెల్లంబోటువాడమన్నపతికినురియున్॥ శా॥ ఘమనాడీత్రిక
సన్నిపాతమునవామ్నాజానికుద్యత్ప్రలాపము। నుద్వర్తనవేగలేచుటకడుంబ
డ్బాహువిన్యాసమున్। భ్రమయున్వేకియుందోచితోచితుదకానాడీస్థితుల్।
దప్పిపోవత్క్రము మెంతేనియులేకయుండెనుగ కాంతుండుండెనొంటూర్పు
తోన్॥ క॥ ఎటువైచినకాల్సేతులు । నటులుండగనెదిరిందన్నునరయకనూ
ర్ధ్వ। స్ఫుటనిశ్వాసంబునంగడుసం। కటపడిపడిదశరధుండుకడతేరెవాగన్॥
వ॥ అనంతరంబబ్రహ్మహత్యాతిపాతకంబునంజేసి యమమూతాకృష్యమా

గుండై దక్షిణాశాపథంబువట్టిపోవంబోవ ముందర॥ మ॥ కని వెఱఁగొబ క్ష్మా-
రథుండు దుష్టజనవ్యాఘ్రాదిస్వరూపాయుధుల్ఘనహుంకారగతాట్టహాసకలి
తోగ్రప్రక్రియారోమహా । క్షణకృత్తికంకరభస్మితాతివృజినప్రఖ్యాతజం
తుప్రజా। ననజాక్రందనభీతిదానముకృతాంతస్థానముగ్రైనముఁ॥ మ॥ క్రి
కచంబుల్పటగార్లుకత్తులుములుంగంటంబులుఁ లోనినా। రకసంఘస్థితియాత
నోపకరణవ్రాతంబు ప్రంబుగా । నొకటన్నిప్పులయేరగత్తగనుభీప్యుద్రేక
ముంగొల్పుచుఁ । వికృతంబైనన వ్వసంయమనినిన్వీక్షించె రాజాత్ముఁడై॥
వ॥ ఇట్లతిభయంకరంబయినసంయమనీపురం బెట్టకేలకతికఠినంబునందరియం
జనియటఁ గ్రోధరక్తాంతలోచనుండును బ్రళయకాలాంబుద నిస్వనుండును
పరిభ్రమద్భ్రుకుటీకుటిల నిటలతటవిటంకుండును, వికంకట వికటాకారుం
డునైన పితృపతిం గాంచి వచలించుచున్నసమయంబునం దదనుమతంబున॥ సీ॥
కాలుసేతులఁ గట్టి గాశృంఖలంబులఁ గట్టి వైతరణిలోఁ బెట్టువాఁడు । క్రొ
వ్వాడిగోరుల గ్రుడ్లు బెన్నెత్తుములుమలంగ మెటీకెఁదానొకఁడుండు। గడెకం
డకండలుగానాడ తెల్లనుఁ జెక్కుఖడ్గంబున నొకఁడుండు। తలక్రిందుగాఁ గట్టి
బలుఅంపములఁ దుండెసుండెంబులుగఁ గోసెనొండొకండు॥ ఎఱ్ఱఁగా నగ్నిఁ
గ్రాగినయినుపరసము। ముక్కులనుఁ జెవులనుఁ బోసె నొక్కఁడుండు। పూతి
గంధబంధురమలమూత్రకూప। మునశిరోదఘ్నముగఁ ద్రోయఁ బూడ్చె నొకఁ
డు॥ వ॥ ఇట్లు దశరథుండనేకవిధనారకబాధలనుభవించుచుండె నంతనక్కడ॥
చ॥ రఘుకులసింధుసోముఁడగు రాముఁడు సానుజరాముఁడై జగ । ద్ఘటిత
పుణ్యసంఘజల విస్తృతతుంగతరంగగంగఁ దా । లఘుగతి వాటిదుష్టమృగ
లక్షణలక్షితసాధ్వసంబర। ఘ్యఘనపథంబువట్టియడి యాసలదైన్యముదో
పబోవుచుఁ॥ వ॥ కొంతదవ్వటిగియటిగి గమనాయాససంజనిత శోక
వ్యాకులితచిత్తయైతత్తరించుచు నతిప్రయత్నంబున నడుగొకయామడగు
నట్లుస్సురని వెట్ట నూర్చుచున దుఃఖాయత్తచిత్తుండై రామ
చంద్రుండు లక్ష్మణుదిక్కు మొగంబై ఇట్లనియె॥ శా॥ కంటే! తమ్ముఁడ! దైవ
సంఘటనశోకంబందు నెవ్వారికిం । గెంటన్ రాదు సుమీ! మహాద్విభవయు
క్తింబొల్పు రారాజుకుం। బంటైనోములకెల్లఁ బుట్టిచనుని పద్మాక్షికారో
నలో। గంటన్నించుచునట్రి పుల్ నడిచెపన్నష్టంబుగా నిత్తరిన్॥ గీ॥ కటు
కుతాలాత్తియరకాళ్ళఁ గాడివెడలు। క్రొత్తనెత్తురులాఁకునాకొమరుమిగు
లేఁబిమసుపాంజేబుమువ్వల వహసకర్ణ। నడకఁబోడిమినబోడిపలు నాతిక

మురోఁ॥ వ॥ అనుచు వైదేహి నుద్దేశించి॥ సీ॥ అతివరో వరభర్మహర్మ్యతలంబులే
బహుభీతిదంబులీ పర్వతములు। తరుణిరో నిరుపమోద్యానవనంబులే కడు
సంకటంబులీ కాననములు। చెలదిరో బహుమూల్యపీతాంబరమ్ములే వర్ష్మం
బునారయునీ వల్కలములు। సకియరో రుచికరశాల్యోదనంబులే యతిక
షాయంబులీయాకలములు॥ అకట రాజాధిరాజజనకాత్మజాత। వైనసీకిట్టి
కొండలమూవహిల్లెఁ। గదె యదృష్టవిహీనుల మొదటి లెక్క। వాడ నైయున్న
నాచెట్టబట్టబట్టి॥ వ॥ అనివగచుచుం గతిపయప్రయాణంబులఁ జిత్రకూటం
బునకరిగి నంతనక్కడ॥ సీ॥ గురుజనాహూతుడై భరతుడు మాతులనగ
రస్థుడరుదెంచి వగలుగుడిచి। తదుదంతమెఱిగి మా తనుఁగదుమా రాడియ
య్యూహత్తరకర్మలాచరించి। చిత్రకూటాద్రికి శీఘ్రంబ చని రాము రట్లో విరా
మునిరమణుగాంచి। భక్తిపొదలఁ బాదపద్మంబులకు మ్రొక్కి వనటగదురఁ
దంద్రివార్త దెలిపి। వినతుడగుచు నిట్లు వేయువిధంబులనన్న ననునయించివి
న్నవించె॥ శా॥ అన్నా! నిన్నొకనిన్నన న్నొకని గానధ్యాత్మఁదానెంచిపా।
పోన్నత్యంబునఁగైకయాత్మ జయరణ్యావాసముం జేతక్రై। నిన్నుంబంచినత
ప్పునైచిమరలక విచ్చేసి రాజరాజవై। నన్నుందమ్ములఁవౌరజాన పదులన్నా
లించిరక్షింపవే॥ వ॥ అనియనేకవిధంబులఁ బ్రార్థించినను రామచంద్రుం
డు పితృవాక్యపరిపాలనా యత్తచిత్తుండై రాజ్యశాసనంబున కొడంబడక
ప్రతికూలోత్తరంబిడిన భరతుండతనిచే ప్రత్యాఖ్యాతుండై తదీయపాదుక
లంగొని యర్చించుచు నందిగ్రామంబున నివసించి రాజ్యానుసంధానంబు సే
యుచుండెనిట రాఘవుండును సాకేతసమీపంబగుట నైసి చిత్రకూటంబు
వాసి తాపసశరణ్యంబగు దండకారణ్యంబు సొచ్చి యచ్చటి ఋషులకు రక్షో
భయంబువుచ్చి గోదావరీతీరంబున సజాయానుజంబుగ నివసించియుండె
నయ్యవసరంబున॥ చ॥ పితరుల సామికింకరులఁ జెన్నొఁగనుంగొని యిట్లు
పల్కెరా। సుతుడగు రామభద్రుడతి శుద్ధుడు గౌతముఁజేరె దత్ఫలం। బత
నివితన్గమింపనగు నట్టిదకావున నొందువల్కకే। రతిరయమూరనాదశరథా
ధిపుఁ జెట్టుడింక బాధలక॥ కం॥ అనుడు భటుల్ నరకంబుల। ననయంబుం
బచ్చమానుడగు పంక్తిశ్యం। దనుధన్యుఁ డవైతివిలె। మ్మనుచుక లేవంగ నార్తి
రతికుతుకముర॥ గీ॥ అప్పుడు దశరథుడిట్లనునయ్యలార ఘోరనరకంబు
లంబడి కొట్టుకొనెదు। నన్నుఁ బాపిసముద్ధరింటొనర్పఁ। గారణంబేమొ తె
ల్పుడీ కరుణతోడ॥ వ॥ అనుడువారయ్యాభవతూర్మారరత్నంబగు రామ

చంద్రుండుసానుజుండై గౌతమీతీరసమాగతుండవ్వొ దానంజేసినీవు ఘోర
నరకంబులవలన నాకృష్టుండవైతివి అతండువినుస్మరించుచు గౌతమీస్నానం
బొనర్చిపిండప్రదానంబుఁ జేసెనేని సర్వపాపవిముక్తుండవై దివ్యపదంబు
నొందగలవనవితండును॥ గీ॥ యమునికింకరులార నేనటుఁబోయి। పుత్రు
లకుమీదువాక్యంబు పొసఁగఁబలికి। వత్తుశరణంబటన్నాజ్ఞయీ వలయునను డు
నెనరుదొలఁగఁగాడఁబోయిరి వ్యాఘ్రరిభటులు॥ వ॥ దశరథుండు ఘనపాతకంబు
నకవతరింపఁబడియెనంబవ్యొ నాలోగౌతమీతీరనివాసులగు సీతారామలక్ష్మ
ణులు నాడుశనంబబ్బమించేసి యుపవసించిరవుడు దుఃఖాక్రాంతచిత్తుండై
లక్ష్మణుండిట్లనియె॥ మ॥ అమరాజేయులదైత్యులందు నిమిశక్రాంతాస
నాసినుడై। కోమనొందఁదగురాజనందనులమ్ము ఘోరారిసంహారదుర్గమ
తేజంబుననొప్పునట్టి మనమిట్టిమార్గాంతరమ్ము స్వమునందుఁబడితిమో
దగుణ్ణలకు దైన్యంబుముదున్నాముగదా॥ వ॥ అనిమఱియును॥ చ॥ ఎటువ
లెచూచినైతుమిప్పుడీ నవలామునురాజనాన్నమును। జటజటాగ్రునేయుడు
కచేకొను మొర్క్గనేదగిందుమ। కటకటతన్నిగోరినాకఁ గాయయు నిమ్మ
డలనోలఁబొంపమి। గటకటలాడుచున్నయుట గాపిధివాంచెటెనిగ్గయాత్మఁడో॥
వ॥ అనివగచుచుసౌమిత్రింగని రాముండిట్లనియె॥ కం॥ పెట్టనివారికిమగలఁ।
బుట్టినదే సాక్షియనుట వినివినలేదా। పెట్టనిదానిసు తేసిటు। ఫుట్టుమనకేల
సేయఁబోలెడునను జా॥ సీ॥ అనుచునన్యోన్యసంభాషణావసరము। నందు
నొల్లననడుగిమ్ముచటకుఁబడెర। ధానవీనాథుడను చెంచెనంతలోన। నట్టికను
గొనిలక్ష్మణుడిట్లనియె॥ చం॥ నిలుసిలురాఘుసార్థ యయ! సింద్యచరిత్రుడవు
రాముడిచ్చుటకా। మొలఁగదు నెవ్వడీవిచటనిల్వగరాదు తొలంగిపొమ్మబో
వెలుపలపోయి వేంట్రుటుకు వెంకఁబోవకనిల్లు వేనసీ। తలఁచుఁదైవ్వనేమున
ని తాధను చెక్కదెనుక్కపెంపునన్॥ శా॥ ఏతాదృగ్విధమంత రాజవిభయున్,
వీక్షించియున్నాడివో। మే తేగాద్యదికంబుసాధ్వసముతో నిల్లించువా క్రుద్ధ్వే
సా। కేతాధీశుఁడరాఘుసాంచకుడఁ బంక్తిస్యందనుండన్ననన్। మీతండ్రిం
దెలియంగఁగొల్లుమది సందేహంబునొనమ్మికన్॥ గీ॥ బ్రహ్మహత్యాపతకం
బునబహుళదుఃఖ। మాపహిల్లఁగనరకంబులందుఁ ద్రోయఁ। బడుటనాచే
హాయిట్లుబడలువడితి। నేమిచెప్పెదనా వెతలింకమీకు॥ వ॥ అనిననవిందయంత
యునువిని యత్యంతదుఃఖాక్రాంతచిత్తులై యున్నకొడుకులంగనిదశరథుం
డు పెండియు॥ క॥ నానమత్రులార! గంగాస్నానముదానంబు పిండసలిలా

ర్పణముఁ గాంచి మానుగ మీరొనరించిన। సేనెగుదు బ్రహ్మహత్య లేదియు దివికిన్॥
వ॥ అనిన విని రాముండు వియోనొనట్లయగుం గాక యని పిండప్రదానంబునకు
భక్ష్యభోజ్యంబులేమియు లేమిం జేసి లక్ష్మణు నిరీక్షించుటయు నతండది యె
రింగి భక్షణార్థంబు పుడమి హింగుదీ ఫలపిండ్యాకంబు సంతరించితి దానం బిండ
దానంబీకంగా కాలంబున జేయనగుననిన నందులకు రామచంద్రుండు సం
దియంబందుచుండెనప్పు డాకాశవాణి యిట్లనియె॥ చ॥ మనుకుల సార్వభౌ
మవినుమాయనుమానము వోగతా ర్తిమై। జనము యదన్నమాను దు నెసం
గుదదన్నము దేవకోటికి। ఘనమని యారగించికుతుకంబున నిష్టదు లైవసిం
తురి। పునుని డుంపిండి పిండములు భూతలమందుఁ దిలోదకంబులున్॥ సీ॥ నా
విని గౌతమీస్నానంబు గావించి తర్పణంబులు తండ్రిఁ దలచి విడిచి। సీతాధిపతి
పితృ ప్రీతి గాఁ బిణ్యాక పిండప్రదానంబు వేడ్క సలిపె। నప్పు డాడకరుదెంచిర
శి వ్యసులాదిత్యులును లోకపాలురు రుద్రగణము। తత్ప్రభావంబున దశరథుం
డనఘుండు దివ్యడాదిత్య సదృశశరీరి॥ కిన్నరస్త్రీయమానుడై కీర్తనీయ। మగు
విమానవరారూఢుడగుచుఁ దనరి। యధికతరమై భవంబున నమరగణము। నం
దునం గూడె నాశ్చర్యమావహిల్ల॥ అసమయంబున॥ మ॥ విక్రతాకారుని తం
డ్రిఁ బాడక మదిన్ని భ్రాంతుడై రాముడం। తకుమున్వచ్చిన దేవకోటి నడుగన్
వారందరస్మద్గణ। ప్రకరంబందున దివ్యుడై కలిసె మీ రాజీతఁ డే చూడుమీ। సు
కుమారా! కృతకృత్యుడైతి విపృథాస్త్రంబులింకేటికిన్॥ కం॥ అప్పుడు కృ
తకృత్యుడనై। తప్పాయని దశరథుండు నాశీర్వాదంబు। ప్పతిలంగా గిటఁగొని।
ముప్పిరి ముదిమంది మూర్ధముం బుడుకుచనున్॥ కం॥ పుత్ర! పితౄణముదీర్చని।
పుత్రుండా కపుత్రుడగు నెపుడమిన తండే। శత్రువగు బుణముదీర్చిన। పుత్రుఁ
డె పుత్రుండు సుమ్ము బుద్ధిన్ దెలియన్॥ గీ॥ గౌతమీ తీరమునఁ బితృప్రీతిగాఁ గ।
నీవు పిడంబు వెట్టుట నేను బ్రహ్మ। హత్య లెడ బాసి త్రిదివంబు నందగంటి। గడపి
తింక పితౄణంబు కొడుకుకుట్టి॥ గీ॥ అనుచు సంభాషణము సేయు నవసరము
నసిద్ధగణములు దేవార్థశిద్ధిగోరి। పెతరులకుఁ జేయు పనియయ్యె సుతుడనై
తి। ఏవు జనుము యథాసుఖమే మునట్ల॥ వ॥ అని పలికి దేవగణంబు దశరథవు
రస్సరంబుగా స్వస్థానంబునకరిగెనంత రాఘవుండు గౌతమీ మహాత్మ్యంబ
భివర్ణించుచు సౌమిత్రిం జూచి॥ శా॥ ఆహా! కంటివె తమ్ముడా! మనము నందా
శ్చర్యమిగ్గౌతమీ। మాహాత్మ్యంబు మహాఘయుక్తుడున సన్మాన్యుండునస్మద్గు
రుం। డూహింపన్ సురలోక వైభవముచే నొప్పారియుప్పట్లను। తాసాహం

బందితెలంగెమక్ మనమదుర్ సంతోషమగ్నంబు గాక॥ సీ॥ మనములోఁ
దలచినమాత్రనవి విధాఘులడచుసిగ్గౌతమియనవినుత । కనులఁగన్గొనిన
మాత్రనఁగామితార్థంబులిచ్చుసిగ్గౌతమి యీశ్వరాణి । స్పృశియించుమా
త్రననసియింపఁజేయుఁ బాపంబులిగ్గౌతమిబ్రహ్మపథగ । జలమాడుమాత్రఁ
నఁగలిగించుసురలోక సౌఖ్యమిగ్గౌతమిసర్వసుఖద॥ మఱియుజలపానము
నరించిమంత్రసమితి । సతతమునుతించివరిసూనవితతిభక్తి । గదురంబూ
జించిచేరువఁగాపురంబు । సేయువారలపుణ్యంబుచెప్పవశమె॥ వ॥ అని
మరియును॥ శా॥ ఏమేపుణ్యముపూర్వజన్మముల యందెంతేనియుం జేసి
మో । ఆయాపుణ్యఫలంబున స్నానమసియాతీర్థసంఘాయిగం । గాయిన్గంగ
సౌఖ్యదాయిగనుగొంగాఁ గొల్వఁగాఁగల్గెనా । మ్మాయంబంబ్వొపవిత్ర
మొందెమనజన్మంబుల్ కృతార్థత్వముల్॥ వ॥ అనిగంగంగొనియాడుచుస
త్యంతహర్షంబున నటనాకశివలింగంబుఁబ్రతిష్ఠించిషోడశోప చారంబులం
బూజించియిట్లనివినుతించె॥ మత్తేభకుంభదళిసవృత్తము॥ మ॥ దాక్షాయి
జీవితవల్లభా జగంధ గతవత్సకివాటకలిత । స్ఫటికన్నసర్వలసదక్షయ్యాకాం
తికరబుత్సౌధినాథమకుటా । అక్షీణసత్త్వజినగిరా క్షేభభాక్షకమహోత్కటోత్త
మాన్వయమన । శ్మిత్యాకరో ఋషివిపక్షేషురక్షితజితాక్షత్స్యభండికితుమే ।
కరిణీవృత్తము॥ పరమేశ్వరగిరిశేశ్వర సదసత్పటికరిస । తరుణాకరగురుణా
నుతకరిణామరశరణా । నిరుపాధికజనపోషకవరవేషకనిరతం । పరిపాలయమాం
ధరాలయవరుణాలయధరమాం॥ మణిదీప్తివృత్తము॥ వందేనందితనందన
నందంసుందరకందరబృందేష్వా । వాసంజన్మవినాశననాశంభాసురవాసవ
వ్యాద్యాసం । శర్వంసర్వసుపర్వసుపర్వం గర్వితగోవరగంధర్వం ।
లీలాచాలిత పాతకజాలం, పాలితసన్ముని రాడ్జాలం॥ వ॥ అనియిట్ల
త్యంతభక్తి తాత్పర్యంబునఁ బ్రార్థించినం బ్రసన్నుండై పరమేశ్వరుం
డు వాత్సల్యంబునవత్సా ! వరంబువేడుమనుటయునుం బ్రసాదంబనిరా
మచంద్రుండిట్లనును॥ చ॥ వరములువేరయేమిటికి వేడమహామహ, వేనవేలు
మ । ద్వరచితవృత్తరత్నములఁజెన్నునుతింపఁగనెల్లకోరికల్ । ధరనగునట్లు
గౌతమిజలంబులఁబిండములుంపఁదప్పెప్రేల్ । నరకములేదునట్లునిటస్నాన
మొనర్చమహాఘమేగువ । ట్లరమరలేకదాముడగునాతనికింగరుణింపవేదయన్॥
క॥ అనవుడునట్లగుఁగావుత । మనుచున్ శంకరుడదృశ్యుడైయొటయేనిం । జని
యెందాశరథియునట । వనితయునసుజుండుగొల్వవసియించెదగన్॥ వ॥

అయ్యవసరంబున నట్టుడు దశగ్రీవు చెలియలు శూర్పణఖయను నది చనుదెంచి
రాముని గామించిన లక్ష్మణుండు తత్కర్ణనాసికానికర్తనంబున వైకృతం
గావించె దన్నిమిత్తాగతులగు ఖరదూషణాదులం దొట్టి పదునాలుగు వేలర
క్కసుల రాముండు ద్రుంచి దండకారణ్యంబు విగతకంటకంబు గావించెనం
తం జుప్పనాతియు నన్న పాలికిం జని, సీతారామవర్తనంబును దనపరాభవం
బు నెఱింగించి దుఃఖించుచు నిట్లనియె॥ చ॥ కలనసమస్తదేవతలం గన్నెదలిం
చెదు సంతలోననె । గెలిచినయట్టిబల్లిదులు కేవలులే మము వంటివారికిం। జె
ల్లెలినైన నాకిటులం జిన్నమనుష్యుని చేబరాభవం । బౌలయను పేక్ష సేసి
యిట్టులుండుట ధర్మమె వీరకర్మమే॥ వ॥ అనినవిని రావణుం డత్యంతరోషా
వేశంబున నీచు మారీచుం బైడి వేడిం జేసి దండకారణ్యంబున కనుచుటయు సీతా
భిలాషం జేసి మృగాకృష్యమాణుండై రాముండు రామావనార్థంబు సౌమి
త్రి నిడి దాని వెంబడి కడుదూరంబు జిగియజిగి యమ్మనవమ్మాయామృగంబు
కూలనేయ నది హా లక్ష్మణా! యని యాక్రందనంబు సేయుచుం జచ్చె నదివిని సీ
త భీతచిత్తయై మఱది నలుగుమనుటయు నతండును॥ క॥ అమ్మాయమ్మలిక
ముచిదు । మమ్మాయమ్మాన్యుం గల్లసతిదితలకు గా । ముమ్మున వాల్దాలై వ
నగ! ముమ్మాటికిన మ్మమమ్మ ముద్దులగుమ్మా॥ సీ॥ అనివలదన్న వినని సీత ని
ర్బంధమున లక్ష్మణుండన్నం గనం గంబోయె । నాలోన రావణుండు చెంచిమా
యమైం గొనిపోయె సీత దక్షిణపు దారి । మొఱ పెట్టునా మెక్కి మొనసి జటాయు
వు కదుపోరి చచ్చె రాక్షసుని చేత । మఱలిన రామలక్ష్మణులు సీతనుం గానక డవి
లో వెదుకం గనుఁగు దెంచి॥ స్వీయకార్యహతుడగు జటాయువునకు నుత్తర
క్రియలొనరించి హస్తకోనుక । బంధుకబరి మార్చి శోకంబు పరిఢవిల్లఁ । గద
లివోవుచు బుశ్యమూకంబుఁ జేరి॥ వ॥ అట సుగ్రీవునితో సఖ్యంబు వాటించి వా
లింగూల నేసి వానికిం బట్టంబు గట్టి హనుమంతునివలన జానకీవృత్తాంతంబరసి
కపిసేనాసహితుండై దక్షిణసముద్రంబు దాటి రావణాది రక్షోగణంబుల ర
ణంబున మరణంబు నొందించి విభీషణుం బరిచరుం గాంగొని హనుమత్సీతాల
క్ష్మణసుగ్రీవాంగద జాంబవదాదులతోం బుష్పకాధిరూఢుండై మరలి సాకే
తంబునకరుగుదెంచి పట్టాభిషిక్తుండై పూజ్య సామ్రాజ్యం బేలుచు సుఖంబుం
డెనని చెందియును॥ మ॥ ఇవి రామాయణసంగ్రహంబు సురవానీవింటి వే
సంతసం । బౌదవం రాముదు దండకాఖ్యవనమందున్నట్టు గోదావరీ । నదిం
బెండంబిడి పైత్రికాఘుముడుగక గావించె దమ్మాలమై । పాతఖండీర్ధము రా

మనామమున నాపొంతన్నమహోఘఘ్నమై॥ వ॥ అనంతరంబ భద్రతీర్థయమతీర్థ భద్రతీర్థ శేషతీర్థ పట్టసతీర్థ మార్కండేయేశ్వరతీర్థ జనార్దనతీర్థము శ్రీశ్వరతీర్థ కోటితీర్థాదిదివ్యతీర్థంబుల వృత్తాంతంబును సప్తసాగరసంగమమాహాత్మ్యంబును త్తరభాగంబున సవిస్తరంబుగఁ జెప్పఁబడియె నైన నందు సంక్షేపరూపంబున వానిం గొన్ని గొన్ని చెప్పెద వినుము మునినాయకులందు సుసకు శతానందుండెట్లనియె॥ మ॥ దితిగర్భంబు గిలించి పాపము గకన్ జేసెం దుర్గదాత్మకధుర్భీతి। వ్రతుఁడై గౌతమి వాడి శంకరునిం గొల్చెం దప్పి సాదంబునం। జితుకంబారినగర్భమేదు గతులం జెవ్వాడుఁ బొంది సౌత్యుత్రులై। ప్రుతుకంగా నటంబు త్రిదండిగుడుఁదీర్థంబ రమ్యంబు తాంబ్ర్యాచెక్॥ క॥ లక్ష్మీతీర్థము పిదపన। లక్ష్మ్యలక్ష్మీవివాదలభితము సాతెు। ల్లక్ష్మీసంవస్థనమున। లక్ష్మినాశనము విను మూలలిదనరారుక్॥

—భద్రాచలక్షేత్రము.—

వ॥ కొన్నిదినంబులకు వలను త్రిసంగటంబున భద్రతీర్థంబు గలదు తద్వృత్తాంతం బెట్టిదనిన॥ చ॥ ఘనవిమునంబు త్రేతాకాలమునం బోల్చకు తోడ సుమేరుశైలమే। పవనము పస్త్ర ముల్ జలము భక్షింగా నేయుక వానకొండకున్। ఇవమునకుం జనించకో కట్టేబడి నారులయేండ్లు పగ్గసం। భవున్ గుణించి తాఁదపమాభక్తి నొనర్చె దృఢవ్రతంబునన్॥ అప్పుడా శంకరనాథు॥ క॥ కమలదాయిఇశ్వర్యమున్న। క్రమమున రామార్చ రాధించుసుక్రమతిన్। గోమగుని దెదని యెంగాల। క్రమమున వారికి వనిం రాగా వసుకొండక్॥ వ॥ అక్కడారుండును రామభద్రపదాంకితుండు గాని భద్రుండను నామంబు వడసి దినదిన ప్రవర్థమానుండై దండకారణ్యంబున శ్రీరామధ్యానపరుండై కతర్పనుండై పరమతపంబాచరించుచుండె నట్లు నేక వర్షంబులు గడచిన వెనుక టి త్రేతాయుగంబున రాముడు సజానూనుజుండై వనంబులం గ్రుమ్మరుచు వచ్చి యచ్చిరుకొండనరివసించి భద్రా! నీనిష్ఠాదతభావంబునకు మెచ్చితి వరంబిచ్చెద వేడుమనుటయును॥ సీ॥ నీలంపుఁ దాలడాళ్లింపు జాలుమై కాలమేఘంబు నాఁగర ముదరమున। లీల దాపలిచకిరాచాలు పేరిటి తైర్గోకాఁడు తెలుగునాఁగ మరుమిగుల। పేరురంబున జారు పేరుసఁగౌస్తుభమిందధనుస్సు నానైసకమె సగ। కడఫదుశ్శంఖచక్రములను గంటలు చాతకరుతము నా సరసమొలుక॥ గీ॥ పరమకరుణారసము భక్తవరులకొసగు। వాని వెలుపలవిల్లమ్ములానితమ్ము। డున్నవాఁ డిమర్త్యసంబు నక్కడున్నవాఁ। రామభద్రుని భద్రుండు రమణగని యెు క॥ కనిభయము భక్తివిస్మయ। మును వినయము నైశముల్ల మునఁ బెనఁగొన

పూర్వభాగము. పంచమాశ్వాసము.

సాగిలపడిసాష్టాం । గనమస్కృతిచేసియిట్లుకడకనుతించెన్॥
దండకము॥ శ్రీజానకీహృత్పయోజార్యమా! హాటకాహార్యధైర్యా! సమా
నోపమానేతరానూనభవ్యప్రభావా! విభావస్వమూచానగోత్రోద్భవా!
భావనాతీతభావా! భవద్దివ్యభవంబెన్ననింద్రాభవాబ్జోద్భవాదుల్ మదిం
జాలరన్నందలంపంగ నేబాలుఁడన్ లోలచిత్తుండ మత్తుండఁజాలన్ సుమీనాఁగ
నేఁయ్యామాయామనుష్యాదినారాయణా! నారదవ్యాసవాల్మీకగర్గాదివా
చంయమిస్తోత్రపాత్రా! జగత్పాత్రసంభావ! నీవేకదా? మీఁదార్కొ
న్న కాలోగ్రనక్రగ్రాహంబుశిక్షించి దంతీంద్రురక్షింతువీవేకదా? యేకదా
చోకుడైనీరథుంజేరు నాసోమకుంగాముకుంజేపవై యేపువేమాపి పెన్నిమ్ము
లత్రాతకర్పించితీవేకదా? మీఁదాఁబేలవై లీలమైవెల్లిలోముల్లుగట్టిత్రిబిట్టూ
దిదేవాళికింతే సుధాప్రాశనంబిచ్చితీవేకదా? సోమదా సేలఁజట్టంగఁగో
లంబవై పుట్టిబిట్టాతనింగట్టి లోకంబురక్షింతువీవేకదా? జోకఁదాల్చిశ్రీ
నారసింహంబవై రంహమాదైత్యసంహారముంజేసి యాత్మార్భనాహ్లాదుఁ
బ్రహ్లాదునింబ్రోచితీవేకదా? నాకదా! గుజ్జుకుఱ్ఱండవై యబ్బలిన్వేడిముల్లో
కముల్గొంటివీవేకదా? లోకదాహంబువాపంగ రాముండవై సాటెకున్ రా
జలోకంబుశోధించిశోధించిఖండించితీవేకదా? యేకదారానుకులవ్రతా! దే
వ! శ్రీరామనామంబునన్ లోకవిద్రావణున్ రావణుంగూల్పఁగానుద్భవం
బందినాపాలిభాగ్యంబవై రెంగటన్ బొల్చిన న్నేలనున్నట్టిసీవావి కుంతాధివా
సుండవావాసుదేవుండవా దేవదేవుండవో దేవ! నీకేనమస్కారముంజేతుఁజే
తోగతింబ్రోచిరక్షింపవే నన్ను నీదాసునిన్ రామచంద్రా! ప్రభాపూర్ణచం
ద్రా! నమస్తేనమస్తేనమః॥ క॥ అనివేడభమ్రొక్కిట్లను । సనునేలఁదలంచితే
నినారాయణనీ । వనుజునితోధరణిజతో । ననయముసాశిరమునందునాఁగఁ
గవరయున్॥ వ॥ అనిభక్తుండతిభక్తితాత్పర్యంబున వేడినసట్లయగుంగాతమ
నిరామభద్రుండాభద్రశైలశిఖరంబున సజాయానుజుండై నివసించియుండెన
దిమొదలచటఁదన్నామనంబునఁ దీర్థంబుపుణ్యప్రదంబయ్యె నక్కడ శ్రీరా
మజయంతిసత్యోత్సవంబు గావింతు రనంతరంబకొన్నితీర్థంబులకవ్వల గోదా
వరీగర్భంబునఁబట్టసాచలతీర్థంబుగలదు తద్వృత్తాంతంబెట్టిదనిన॥

—* పట్టసాచలతీర్థము. *—

కం॥ గురుభక్తిఁబట్టసంబను । పరమాయుధమొకఁడుశివునిభజియించిశి
వం । కరనాథునిబువుమెప్పడసన । హరుఁడట్లగుగాతపిదపసనివరమొసఁగున్॥

వ॥ అనంతరంబ కొంతకాలంబునకు దక్షప్రజాపతియీశ్వరధిక్కారంబున నొక్కయజ్ఞంబు గావించుచుండ నటకవా పార్వతియయ్యజ్ఞంబునం గూతురగుట తనజనకునవమానంబున తనదేహత్యాగంబు గావించుకొనుటయు నదివిని యుగ్రకోపాగ్రహుండై క్రోధాగ్రహంబునం బగదిపోవనప్పుడు తన్నిటలతటపతిత స్వేదబిందుసందోహంబువలన వీరభద్రుండు నారుద్రుండుపొడమి తదను మతంబున నతఁడతిరౌద్రంబున దక్షాధ్వరధ్వంసంబు గావించి మరలివచ్చిన ప్పుడు పట్టసాద్రికరుదెంచి భద్రకాళీసహితుండై నివసించియుండె నయ్యవస రంబున॥ ఉ॥ తీర్థములే క్షేత్రమది దివ్యము భవ్యము నైనసిద్ధిదం।సార్థకనామువే దను మునన్నుతితో డదలంచిలోకర। తీర్థములొప్పుట్టసమునందునవా ప్పుగుణండనంగనా। కీర్తనముల్గ్యానథోభువనదివ్యతరంగిణినుండియూరి ష॥ క॥ అనిరమా నవానవ।లానిజభవనివార్తిలవినెట్టయునని। గానీ నూనెటబలనం। గానెటికీ జాన లేకగనుమురనమూ॥ వ॥ గానం జేసిసందు నసీతురంబునందిలువఁనిట్టలేదద్యా భూమండలంబునఁ బెక్కుటన్లైన దివ్యలింగ బ్రహ్మసులామీభద్రంబార్థించుట గాక సతండకుండంబుపై నొక్కశిలాఫలకంబు పెట్టెనందుపై గొన్నియేండ్లు గౌతమీగోదావరియిను దెస తీర్థం బున స్నానపానాదు లొనరించియుండ్రలగుదు రిది క్షేత్రపంచకంబునందు కుటిన్మైప్రసిద్ధిగాంచె నటువమ్ముటకొన్నితీర్థంబు లపైమార్కండేయతీర్థం బుగలదదియెట్టిదనిన॥

— ✻ మార్కండేయతీర్థము. ✻ —

చ॥ కలదువ్యాకండుకక్ నుతిజగంబున వాతసికోక్సుశీలనా। బాల సుకవానిగుమూబు సుతులేమిలగ కవెంతను। జ్వాలము గళంకమునుంగురిచి సాధునకపంబొ పసంచిస త్రాను క। సలలినికీర్ణా గాంచిసకొంతమంటిరజీ వికబుత్తురు క॥ క॥ కసిసుతుమార్కండేయుండనుపేరుబిలుచుకొనిచున వికతుక మునక్। వెసమదుగానాత్మంచుక్ దివవిన మునదెల్లతెలిక్కనెలనా సలరెక్॥ వ॥ ఆమార్కండేయుండును బాల్యప్రభృతిశివభక్తిపరాయణుం డుగాన నుపనయనానంతరంబునంబ్రతిగ్నితుత్తాసినరతుండును శివపూజా

డునై యుండ పదియేనువర్షంబులునిండవచ్చె నప్పుడొక నాడా కాశివాజనీకుఁ బదియారవ యేడురు డెందు నాడు మరణముగునసనితండులుజడియక తండ్రియనుమతంబున గౌతమ్యుత్తరతీరంబున నగుభృగ్వగిరి కేగియట నొకశివలింగంబుఁ బ్రతిష్ఠించి తపంబొనర్చుచుండె నాసమయంబున॥ మ॥ గళగర్త్రప్రతిపాదితాస్యవివరోద్గ్రాంతోగ్రనిధ్వానుఁడు। స్థూలశ్మశ్రుకృతరోదసీకుహరుఁడస్త్రోకాగ్నిభీముగ్గ్రదా। చలితప్రస్ఫుటహస్తుఁడత్యధికదుష్టభ్రూయుఁడుండుజ్వలఁజ్వలనజ్వాలఃభాభనేత్రముఖుఁడావైవస్వతుండుగ్రుఁడై। పెలుచకావిభ్రునిపాపిష్ఠమగ్లానిఁదనకానిచ్చేనెనచ్చోటికిన్॥ గీ॥ వచ్చిలింగంబు చెంగటఁ జెచ్చుపెలుగు। భక్తిఁదపియించునమ్మునిఁ బట్టినరసి। కంఠమందుఁ బాశంబుగట్టదిగిచె। మునియుఁగనువిచ్చియట్టిగర్గొనియెసలని॥ వ॥ కనుంగొని యధికసాధ్వసకంప్యమానకాయుండై గడగడలాడుచుండతడియకప్పుడునిసెడదనిడుకొనియిట్లని ప్రార్థించె॥ ఉ॥ ఎక్కడనుంటివోయి పరమేశ్వర! గ్రక్కునరాగదోయి, నీ। డెక్కడివాడొకానియొకఁడేకటిచీకటులీను మేనివా। డెక్కటీడున్న నెక్కొనియొక్కడుఁజను డెంచికంటనిన్। గ్రుక్కుకయున్న నిందిగిచెఁగుత్తుకఁ గుందగులించి పాశమున్॥ చ॥ గడగడలాడు నెమ్మనము గాయమకంపమునొందుఁ గన్నులున్। వెడలెడు మీదికిన్ బిగువు వీడెడుపాదులు దప్పె ప్రాణముల్। నడికెడు మూర్ఛవచ్చెఁగనాకొకరుండిటఁ దిక్కులేడయో। తడివడి వచ్చి దాసునిఁ గృపామతిఁ బ్రోవవె చంద్రశేఖరా॥ సీ॥ కడలిద్రచ్చెడువేళఁ గలిగినవిషముఁ గుక్కఁ బట్టి జగమురక్షింపలేదె। సుపలకసాధ్యమై యొరియునలపవనుఁ గాఁ జేఁబట్టి జగమురక్షింపలేదె। కూసి నెల్లరఁ జంపుకొను లేడిరక్కసుఁ జావఁ జెట్టిజగమురక్షింపలేదె। విపరీతమొనరించు త్రిపురాసురులగోడు చెడగిట్టి జగమురక్షింపలేదె॥ గీ॥ మరియునని గరసాధ్యమైపరగుపనుల। నెన్ని యేనియుజేసితివెన్నఁదరమె। యట్టినీకుఘోరమ్మగాదిట్టిపనులు। గాసునసుఁ బ్రోవ గాఁగ దేవదేవ శంకర। వ॥ అనియనేకవిధంబులచేడి నేతి॥ గీ॥ హరమహాదేవ శంభోయటంచుభక్తి। గదురు శివలింగమున బడికౌఁగలింగి। నెమ్మనమ్మునందునీయమ్మ చేసి। హరమహాదేవశంభోయ

టందును. సీ॥ మ॥ అత్రుటాలింగమొందుదునుండిగిరిశుండావిర్భవంబందితే। మ్మిళితవచ్చా! వారిపేమాటంబు నైదిబుల్ హేయాకృతిందోడున । కట్రుపవా స్వీకారమనుంగలింగానుమనోదేఁ! పొమ్మటంబాడితెము । ల్లవ్రుదుంజావకపొ ల్పునట్టిమవరింబచ్చించెనమ్మాంసిక॥ వ॥ అట్లనుగ్రహించిశివుండంతర్థానం బునొందె నదిమొదలాలింగంబు మార్కండేయేశ్వరనామంబునం బొలు పొంది సేవకులకభీష్టంబులొసంగు నపమృత్యుపరిహారంబగు నామార్కం డేయతీర్థంబున కొక్కింతదూరంబున గోదావరియేడుపాయలై సాగరసం గమంబునొందెనసిన నలువంగాంచి నారదుండిట్లనియె॥

—* సప్తసాగరసంగమామాహాత్మ్యము. *—

చ॥ కమలజ! త్ర్యంబకంబునుతి గౌతమివేడుక నింతదూరమే। కముక ముతోడవచ్చి కతుకంబునచ్చట నేడుపాయలై । గమనము సేతికెందగిన కారణమెట్టిదియై మెలంగునా। క్రమమది యంతయున్ వినంగఁగోరుకమయ్యె నెయుంగఁజెప్పవే॥ వ॥ అనినంబురి మేష్టియిట్లనియె॥ మ॥ కౌముకా! గౌతమ మౌనివెంటఁబడియగ్గోదావరీ దేవిదుం । దుడుకుల్ సేయుచు నార్చి క్రేళ్ళుఁబు తుదుందుంగప్రచారంబులం । దొనుకుందోద్వృతివోవ్రులేకపగిదిన్ గౌత్రాంత రితంబులన్ । గడలన్నిండిసమాగుహింగదియ వేదుర్కొంబోవ్రుచోనంతటన్॥ వ॥ ఏతత్ప్రకారంబు సహింపదుస్తరంబరితలంచి రత్నాకరుండు మానుపాకా రంబుధరియించి మార్కండేయేశ్వరతీర్థంబుకడ గంగతో నెదురుకొలువడ సి యిట్లనియె॥ మ॥ తమణీ! నిన్ ధరియింపఁజాలుమ నె యేతద్విషనా వేశమా। వ్రుహుపాకారము। దాల్చియొకర్ మొగమైపా త్రీయవేవచ్చినన్। గరుణాంతః కరణంబుతోసిటనమూర్గార్గైనమార్గంబులై । యరుదేఁదాల్పైదనట్లు చేయు మనుచున్ యాదః పతిభుండేగినన్॥ వ॥ అసమయంబున ॥గీ॥ కశ్యపాత్రిభరద్వా జకౌశికులును। జామదగ్నివశిష్ఠులుస్వాపదేశ। ముంటుగంగఁగాంచోవచ్చిమం నినిగంగఁ। బ్రార్థనముచేసిరిమ్మాంగిమ్మానుదుభక్తి॥ వ॥ అనంతరంబగ్గౌతమియు గౌతమానుమతంబున రత్నాకరోపదేశంబునను బుషి ప్రార్థనంబునసమ్మా ర్కండే యతీర్థంబుకడనేడుపాయలై సప్తషిభిరభిస్వరంబుగా సాగరసంగ

౧౦౨॥ ఉ॥ కశ్యపమౌనిజుష్టయయి కుంధినిఁ బొందినవాక దేవతా।వశ్య
-లెల్లవాకలకుఁ బాయనితుల్యఫలంబు నిచ్చుటన్। గాశ్యపి దుల్యభాగయనిక
శ్యపుఁడాడకుఁ దోడిదెచ్చుటన్। గాశ్యపియందు నామములఁ గాల్చునఘంబులు
శేవకాళికిన్॥ క॥ అత్రిసమానితంబుఁ బవిత్రంబై కడలికడిఁగి వెలసెడునదిలో।క
త్రయవిశ్రుతమైతగు। నాత్రేయియనఁగ బ్రహ్మహత్యాపహమై॥ క॥ ధా
రుణిని భరద్వాజని।తోరత్నాకరమునంటతో చెడునదియున్। భారద్వాజం
బని యొందు। పేరున వెలుఁగొందుఁ బాపవిసరఘ్నంబై॥ మహాస్రగ్ధర॥ అల
విశ్వామిత్రజుష్టంబయి కడలినినత్యంత గాథానురక్తిన్। గలియంగాఁ బాయి
సేరా। గమగదితములత్యుష్యమెల్ సత్ఫలంబుల్। గలఁగంగాఁ జేసి తాభక్తవ
రులఁ గరుణన్ గాంచి రక్షించుచున్ భూ। తలమందుం గౌశికాఖ్యన్ దనరెడు
దురితధ్వాంతసూర్యోదయంబై॥ క॥ గౌతమముని చేసందృము। నాతతగతిఁ
గూర్పఁబడిన యాపగ ధగణిన్। గౌతమియనఁగంగడువి। ఖ్యాతింగొని వెలసెఁ
కలుషహారమై వరమై॥ గీ॥ పృథివి జామదగ్ని వృద్ధగౌతముఁడనఁ। జెలఁగుమౌనిక
డిఁగలుపుకతన। నలరువాక జామదగ్నియు వృద్ధగౌ।తమియుననఁగఁబడి యెసఁ
ముఖమగుచు॥ శా॥ ఆశాంతప్రథితప్రభావుఁడు వశిష్ఠాఖ్యాకశాపాయుధుం।డీ
శార్చానిరతుండు గౌతమునిఁ దానెంతేఁ బ్రార్థించి స్వా। వాసంబంతర వేదిఁ
జేరఁగొనిపోవం బొల్చు గంగమ్మయున్।వాశిష్ఠాఖ్యవహించి పాపహారమై వర్ధి
ల్లునెప్పట్టునన్॥ చ॥ కడకనరుంధతీశ్వరుఁడు గౌతమిఁ దోడుకపోవువేళఁ దా।
ర్క్ష్యుఁడు దివినుండి రివ్వురనుచున్ రయమారఁగ నేగుదెంచియొ।క్కరుఁడగు నముక్క
నంగమిచి యానదిఁ గొంత హరించిపోఁడై। వడివడి దక్షిణంబుగను వారు
ధుఁగన్గొని యవ్వశిష్ఠునన్॥ చ॥ కనుఁగవనల్కలోలతనలుకం బదతాడితకా
లసర్పమో। ఘనఁగ దురోజు చెవ్వడపురాశిఁ గరుడుండ వెతస్థరుఁడవై।నినుఁగ
నుఁబ్రోమియువ్వమఖనన్ మదధీనధునిన్ హరింతువే?। నినుఁగడతేర్తుగానియి
టు సీదొరఁబూచియ సూవసైచితిన్॥ మహాస్రగ్ధర॥ అనుచున్నోనాడరోషం
బడరఁగ గరుడవ్యాహృతంబైనవాకన్। జనుతేవా లేనిఁ జూడం జనియుములిగి
నన్ సద్గతుల్లేక పాపం। బునసౌనాపంకరూపంబున మునిగితుదన్ బుట్టుచో

నీవయోనిఁ । జననంబుం బొందిపాపైవనిధొదవనునుణా శాపమిట్లేర్పవళీం
దా॥ క॥ శాపభయోద్రేకంబున । నాపన్నగవైరి వైష్ణవాచార్యు లనో
శాపాయుధుసిందగ్గరి । కోపమ్ముపసంహరింపుగుగ జనవర్యా॥ చ॥ ఎఱు
గక తప్పుచేసితిసహోనుండవన్ననను గ్రహించినే । గదికరిఁ గొన్నయున్ననికిఁ
గల్గినశాపము గ్రమ్మరింపవే॥ పరమవ యాపమగ్ర యని పలుక మునులంద
రింగియొంతయుఁ । గరుణదలిర్ప నట్లయు వగన్నసియమ్మునులుస్సు పల్క
దుఁ॥ గీ॥ రవిదినంబులయందు సంక్రాంతిదినము । లందుఁ బర్వదినంబుల
యందుమాత్ర । ముదకమూడగనగు శాపము దనెప్పుడు । నిగళములనా
డగలఫలమింతమాత్ర। లోన జంతువుల కుదయించునైన తేయా॥ వ॥ అవిశాపం
బువలికిన శిష్యుండును గేస్పుడు వెళ్లైన తోయుండనుసిన నదిసాగరసంగమం
బు సేయుకటన డించి వైకుంఠంబున కేగి గంగయు నదులంగిన సాగరసంగమం
బునొందె॥ గీ॥ వైన తేయ వ్యాసంబయు వనధిఁ గేను । లజ్జమ్ము గవైన తేయంబు
నాగ। బర్వదినములమునిగిన వారికెల్లఁ గలిగిన మహాదుఃఖ సుఖమిచ్చి పరగుచుం
డు॥ వ॥ మునివర! యేమువాయులనము ద్రమ్ముగోసగంగవ్ర త్తిముఁ। మనమా
ననిల్పితేఁ మునులమాలిన వారున దాగునైకివలే యనెనలప ప్రసంగములం బో
యి జలంబులనాడ లేనిపెం । ఘన నొక యేటిలో పలనంబుత్తులనొంది చూసుం
డు నేటికిఁ ॥ కం॥ నాఘ్రుమసుంతోషంబున । దేవమునిప్రవరుండనియెన్ని
పొందుసితోడఁ దేవా! నీకరుణఁ గో। దావరిప్ర త్రంబువింటధన్యుండనైతిఁ॥

—॥ పుష్కరమాహాత్మ్యము. ॥—

వ॥ మరియునగ్గోదావరిపుష్కరమాహాత్మ్యంబువిన డెందంబానం
దించుచున్నయది శ్రమయని విచారించక కించిజ్జ్ఞానసన్నుంచు కథ గ్రహించవే
యనిననతండిట్లనియె॥ గీ॥ గురుండు మేషాదిరాసులఁ గూడగడుపు। చుండు పం
డ్రెండు నేదులనుత్తమంబు । లైన గంగాదినదులకు సమరుచుండు । పుష్క
రంబనియొప్పుగుమీ మునివరేణ్య ॥క॥ అందునను సింహరాశిని । బొందు
గ గురుండున్నయెడు పుష్కరమగుచుం । బొందొందిగౌతమీనదియందరిడు

ఁగ్రుంకి వరసినమాత్రకే ॥ గీ॥ మూఁడువందలునరువదిపుణ్యమైన । సుది నముల మూఁడుకోట్లు నేలనడియు ౘలక్షలపైఁదీర్థములానఁగియందుఁదీర్థ । ములనుకలుపహారంబులై కలసియుండు ॥ ఉ॥ అప్పుడునాదిమధ్యమునసంతము నందునసుత్తమంబులౌ । ముప్పదియాఱుకోటిజాలలపుష్కరపర్వమునందు దేవతల్ । ముప్పిరిగొన్నభక్తిమెయిముప్పదికోటులు మూఁడుకోటులుక్ । దప్పక గౌతమీనదిసిఁదానునివాసము సేతు రెప్పుడుక్ ॥ గీ॥ ఎల్లనదులునునదములు నెల్లఋషులు । నెల్లసురలునుపుష్కరమెల్లిఁ యనఁగ ! వచ్చిగోదావరీనదివాసమందు । రేటిదనుక సుదురితము లేకపోరిరు ॥ చ॥ అఱువదివేలయేఁడులు సురాపగనాడినసౌఫలంబు । పుష్కరమునఁనొక్కవాసరమల గౌతమినాడినసౌఫలంబులో । సరిపడదంచు వేదములుచాటవచించెదుఁ గాననప్పడే । దురితములైననాశమగుదీర్థములాడిననెట్టివారికిక్ ॥ గీ ॥ పుష్కరప్రవేశదినమ్ము మొదలుగాఁగ । నిత్యమునుస్నానసంధ్యాదినిత్యకర్మ । లాచరించుచు నెప్పిస మొట్టిదాన । ధర్మములుచేయునగునేటిదనుకనరుఁడు ॥ వ॥ ఏతన్మాహాత్మ్యంబు సవిస్తరంబుగా నెఱిఁగింపదుస్తరంబులో చిన యంత మట్టుగుట్టు వెట్టకెఱిఁగించితినని మరియును ॥ చ॥ మునివర గౌతమీమహిమ పూర్ణముగా నెఱుఁగింపనూరుపూ । యనములు వట్టునింత చెలియింగ వచించితి గాననంతయుక్ । మనమున జాచుకొమ్మి కగ్రమంబుననీకస్ఫురించు వేదముల్ వినుతియొనర్పలేవమచి వేగతులక్ వివరింపగాఁగలక్ ॥ గీ॥ రోగములనూర్ధ్వరేతసుత్తలైగడంగు । మునులకేగతివచ్చునో మునివరేణ్య ! గౌతమీతీరవాసంబు గన్నసర్వ । జంతువులకాగతి యగల్గుసత్యముగను ॥ గీ॥ మునికులాంబుధిచంద్రమ ! పూర్వజన్మ । ముందుసిహాజన్మమందు సమార్జితంబు । లైనపాపంబులన్నియునవనియందు దగ్ధమగు గౌతమీతోయదర్శనమున ॥ వ॥ బుధనుత వేదచోదితముఖ్యదమైతగు గౌతమీమహా । కథనొకపద్యమేనియు నొకానొకయక్కరమేని విప్రుఁడుం । బుధుఁడు వచింప గావినినబొత్తము జాబిపఠించెనేనిహా । తృధగతసగర్భకామ్యములవశ్యము పొందెదు నెట్టివాఁడునుక్ ॥ క॥ అ

సితమ్మిమాలినాం దవమునకిట్ గౌతమీమహాత్మ్యమునఁ దౌర్థాగం । బున విని చె
నను దుసూతుఁడు । వినిపించెన్ శౌనకాదిబుధులకెలమిన్ ॥చ॥ వివిధతీ
ర్థాగమప్రమునవికథారమణీయము సదా । శివమహిమార్థికాస్పదము
శైవవిశేషవిబోధకంబునై । యవిమలగద్యపద్యరచనంబగు కబ్బము భక్తి వ్రాసి
నన్ । దనవిభవంబిచ్చి నను ప్రోవ సిరిం బరమార్థసంపదన్ ॥మ॥ నగవాక్యోర్వభ
వ్యగాంతసంఖ్యశకె మాఘసద్వర్షంబునం । దగ రాజాపింపఁజేప్ప నంచితుఁ
డుత్కృష్టాభిఖ్యుఁడాం । ధ్రావనీవ్యగ్రనుపాజవ హేంబ్రంటునిమిస్రగామవా
స్తవ్యుఁడా । భగదాగ్ఘాంధుమగావసుంధని దరిప్పంగాసి సిగంధముల్ ॥
వ॥ చిరుతన శైవవిద్యలవి శైవమునాగాకడి కేసి నన్వలు । జఱుగసంబుగానాశివ
రహిసమగానోశ్చవద్దయాగన । స్ఫురణనిర్ణీకృపినమతృకనగవచి
ంచిలోకమం । పాలగ త్రైపమినిసమ్మున నెచిసిన్నత్తగింపుడు॥

—*॥ ఆశ్వాసాంతము. *—

చక్రబంధము॥ శా॥ స్వర్గాపృష్ట సుతాంపగాయిక మహా వర్తిష్ఠ
మూర్తితమా । సర్గోన్నతి బంధనామకవిమోషాపద్మధరాకల్పకా । భర్గా
మూర్ఖసమాహమోహకగదేవాళిస్మ భూవికనా । మార్గాభాస్వదు
మాంగసంగభవభీమాపృక్తకాలభమా॥

పాదభ్రమకము॥ కం॥ సాగసమాసమాసగసా । ధీగశమగసుధినమ
ననధిసుగమశగధీ । సాగపరసారమసా । మారవిసాదమవరవిమదగసవి
రమా ।

మాలిని॥ మనివహ్నదగాసనేశానమార్గగఢోపనాశా । కనదవగన
నేశా కావ్యకృచ్చిత్రకాశా । ఘనకలితనోశా నైవతత్త్రోపదేశా । పసితవ
రనిదేశా పార్వతీజీపతీశా॥

గద్యము. — ఇది, శ్రీపరమేశ్వరానుగ్రహ సమాసాదిత కవితావిచిత్రాపస్తంబసూత్రపవిత్ర, కౌశికమునివంశకర్తృగోత్ర,
శ్రీపాదకులకలశార్ణవ పూర్ణరాకాకైరవమిత్ర,
సుబ్రహ్మణ్యార్యపౌత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర, సుచారిత్రాభివర్ణనోభయకవిమిత్ర, సకలసజ్జనవిధేయ కృష్ణమూర్తినామధేయప్రణీతంబైన గౌతమీమాహాత్మ్యంబను మహాపురాణంబునం బూర్వభాగంబునందుఁ బంచమాశ్వాసము.

శ్రీ పరమేశ్వరార్పణమస్తు శ్రీ.

